సంక్షేమ ప్రదాత కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆదరించండి

● ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

బీఆర్ఎస్‌లో చేరుతున్న పుట్ట లక్ష్మణ్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

ముషీరాబాద్, నవంబర్ 7: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ కోరారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంగళవారం హైదరాబాద్ జిల్లా మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది పుట్ట లక్ష్మణ్ తన అనుచరులైన చిలక శంకర్, సయ్యద్ గౌస్ పుట్ట వెంకటస్వామి, శ్రీనివాస్, సాయికుమార్, కార్తికేయ, పరమేష్‌తోపాటు తోపాటు వందమందితో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికి ముఠా గోపాల్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కొనసాగాలనే తలంపుతో అన్ని వర్గాల వారు తమ పార్టీలో చేరుతున్నారని అన్నారు. తెలంగాణ సమాజం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి ముందుకుసాగాలని కోరుకుంటున్నారని, కాంగ్రెస్, బీజేపీ నేతలు చెప్పే దుష్ప్రచారాలను ఎవరూ నమ్మడం లేదని అన్నారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెప్, బీజేపీలు పని చేస్తుంటే సీఎం కేసీఆర్ అభివృద్ధి కోసం తపన పడుతున్నారని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత నిత్యం జనం మధ్య , ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశానని, వెయ్యి కోట్లతో గతంలో ఏ ఎమ్మెల్యే చేయనన్ని అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. ప్రజాహితం కోసం పని చేసే తనను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాను చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటు ద్వారా మద్దతు పలాకాలని విజ్ఞప్తి చేవారు. బీఆర్ఎస్ అన్ని వర్గాల సంక్షేమం, శాంతి కోసం పని చేసే పార్టీ అని, కేసీఆర్ సీఎం అయిన తరువాత నగరంలో శాంతి భద్రతల సమస్య తలెత్తడం లేదని, అన్ని వర్గాలు కలిసిమెలిసి జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, పర్స శ్రీధర్ శర్మ, ఆర్ శ్రీపతి, దీన్‌దయాల్‌రెడ్డి, రజినీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ముషీరాబాద్ నియోజకవర్గానికి చెదిన పలువరు నాయిబ్రాహ్మణ సంఘం నేతలు మంగళవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్శిగుట్టలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం నేత ముఠా జయసింహ వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ముఠా జయసింహ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు

పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరికలు

యువజన నాయకుడు ముఠా జయసింహ సమక్షంలో పార్టీలో చేరిన యువకులు, మహిళలు

చిక్కడపల్లి, నవంబర్ 7 : బీఆర్ఎస్ పార్టీలో ఇతర పార్టీలకు చెందిన నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో చేరుతున్నారు. రాంనగర్ డివిజన్ బాగ్ లింగంపల్లి పాలమూరు బస్తీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ సమక్షంలో మధు, వీరన్న, శివలతో పాటు 100 మంది మహిళలు యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముఠా జయసింహ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున్న చేరుతున్నారని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి భరోసా ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ వెయ్యి కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ పై నమ్మకం ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. డివిజన్ యూత్ జనరల్ సెక్రటరీ నిధిన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావులపాటి మోజస్, మన్నె దామోదర్‌రెడ్డి, నిధిన్, మల్లేశ్ యాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి మంచి స్పందన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, నవంబర్ 7 : గాంధీనగర్‌లో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని మంగళవారం ముషీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్, ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. ప్రతి నాయకుడు,కార్యకర్త ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో ముషీరాబాద్‌లో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి ఎక్కాల కన్న యాదవ్, యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ, ముఠా నరేశ్, బీఎన్ శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గుప్తా, గడ్డమీది శ్రీనివాస్, పాశం రవి, మాచర్ల పద్మజ, శ్రీధర్ రెడ్డి, రవిశకంర్‌గుప్తా, బత్తుల కిరణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT COURT: AT KUKATPALLY
O.S.No. 1212 OF 2022
BETWEEN:
K. Krishna Murahary ...Plaintiff/s
AND
V.V. Bhaskara Murthy (Died)
Rep Lrs. V.V Padmaja & 2 others
To,
1) V.V. Padmaja, W/o Late V.V. Bhaskara Murthy, 2) V.V. Vardhini Sree Lasya D/o Late V.V. Bhaskara Murthy, 3) V.V. Lavanya D/o Late V.V. Bhaskara Murthy, All are Residing at R/o. H.No. 1-3-183/33/7/A, Kawadiguda, Hyderabad-500080
..Defendant/s.1&3
Please take notice that the above suit Vide O.S.No, 1212/2022 if filed by the plaintiff against the defendants and the said suit is posted on 28-11-2023 for Defendants No. 1 & 3 your appearance and counter if any, therefore you. (D1 and D3) are hereby called upon to appear either in person or through an advocate in the above suit before the above said court on 28-11-2023 at 10.30 AM failing which the suit will be decided on merits in your absence.
//by Order of the Hon'ble Court//
Sd/- C.JANARDHAN, Advocate
Off: Plot No.43 Shakthi Nagar, Bharathnagar, Hyderabad. Ph.9440573825

ముఠా గోపాల్ గెలుపునకు కృషి చేయాలి

సమష్టి కృషితో ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ గెలుపునకు కృషి చేయాలని మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వి.శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల హరిబాబు యాదవ్‌లకు సూచించారు. వి.శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల హరిబాబు యాదవ్ మంగళవారం ముషీరాబాద్ ఎన్నికల ఇన్‌చార్జులు ఎమ్మెల్సీ ప్రభాకర్, ఎక్కాల కన్న యాదవ్, ఎమెల్సీ నవీన్ రావు, పార్టీ నగర ఇన్‌చార్జి దాసోజుతో కలిసి మంత్రి కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అభ్యర్థి గెలుపు కోసం పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. – ముషీరాబాద్/ చిక్కడపల్లి, నవంబర్ 7

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

బీజేపీ నాయకుడు గదె వేణుగోపాల్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

కవాడిగూడ, నవంబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో ఇతర పార్టీల నాయకులు చేరుతున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎండి.సాయికృష్ణ, పానుగంటి ప్రభాకర్, హనుమాన్ టెంపుల్ చైర్మన్ గొల్లగడ్డ రాజశేఖర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో కవాడిగూడ డివిజన దోమలగూడకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గాదె వేణుగోపాల్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో తనను గతంలో కంటే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్ ప్రసాద్, జనార్దన్ పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో ఇంటింటికీ ప్రచారం..

గాంధీనగర్‌లో కేనరా బ్యాంక్ సమీంలో ప్రచారం చేస్తున్న డివిజన్ నాయకుడు గడ్డమీది శ్రీనివాస్

చిక్కడపల్లి, నవంబర్ 7 : గాంధీనగర్‌లో డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతుంది. బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మాన్యిఫెస్టోను వివరిస్తున్నారు. అదే విధంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నాయకుడు గడ్డమీది శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం చేశారు. నాయకులు ఎం. భాస్కర్, సురేశ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

గాంధీనగర్ ఆంధ్రా కేఫ్ చౌరస్తా వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గుప్తా, భాస్కర్ తదితరులు